జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 6 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 7



# ఈ ప్రాంతంపై మక్కువ ఎక్కువ ...

- కష్టకాలంలో ఈ నియోజకవర్గ ప్రజలు నాకు అండగా నిలబడ్డారు
- కమీషన్ ల కోసమే కాలేశ్వరం కట్టారు.
- ఈ పేదోడి ప్రభుత్వంలో కూడు, గూడు కల్పించడమే మా లక్ష్యం
- వరి వేసిన ప్రతి రైతన్నకు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- మున్సిపాలిటీ ఎన్నికల్లో అండగా నిలవండి... అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం.... రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి



2 లో...




## పూర్తి స్థాయిలో లక్ష్యాల సాధనకే 'సంపూర్ణత అభియాన్'

### ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**గుండాల, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** సంపూర్ణత అభియాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించడమే ప్రభుత్వ ఉద్దేశమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా గుండాల మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంపూర్ణత అభియాన్ ను ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. స్టాళ్ల నిర్వాహకులతో మాట్లాడి ఆయా శాఖల సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ విజయవంతం కావాలంటే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంగన్ వాడీలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఉన్న వాటిని

మిగతా 2 లో...



6 లో..

# వడ్డీ వ్యాపారస్తులు.. రౌడీషీటర్లే...!

- ఓటర్లను వెంటాడుతున్న 'నేరస్తుల పరేడ్'
- భయ రాజకీయాలకు వేదికైన పట్టణ ఎన్నికలు
- క్లీన్ ఇమేజ్ అభ్యర్థుల కన్నా.. వివాదాస్పదులకే సీట్లు
- కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ పార్టీలు ఇదే తీరుతో ముందుకు..

ప్రజాస్వామ్యం పేరుతో జరుగుతున్న ఈ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు ఈసారి ప్రజలకు పండుగలా కాకుండా భయాన్ని కలిగించే పోరుగా మారుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈసారి బరిలో నిలిచిన కొందరు అభ్యర్థుల నేపథ్యాలు చూస్తే, ఇది ఎన్నికల పోరా? లేక నేరస్తుల పరేడ్ నా? అన్న ప్రశ్న ఓటర్లను వెంటాడుతోంది.

**కార్పొరేషన్, మున్సిపల్ బరిలో వివాదాస్పద అభ్యర్థులే ఎక్కువ?**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## గిరిజన యువత మార్కెటింగ్ లో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ వెల్లడి**



**భద్రాచలం, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి :** నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవితంలో స్థిర పడటానికి ఉన్న ఊరిలోనే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతీ యువకులకు సూచించారు. గురువారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ పొందుతున్న గిరిజన యువతి యువకులు శిక్షణ పూర్తవుతున్న

మిగతా 2 లో...

## మావోయిస్టుల భారీ ఆయుధ డంప్ స్వాధీనం



**చర్ల, ఫిబ్రవరి 5, (ప్రజాజ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణ పూర్ లో డీఆర్జీ, పోలీసు బలగాలు నక్సల్స్ దాచిపెట్టిన భారీ నక్సల్ ఆయుధాల కర్మాగారాన్ని స్వాధీనం చేసుకున్నాయి. విశ్వసనీయమైన నిఘా సమాచారం ఆధారంగా సుమారు 1000 కిలోమీటర్ల దూరంలో ఉన్న సోన్పూర్ పోలీస్ స్టేషన్ కింద విజయవంతమైన సెర్చ్ ఆపరేషన్ జరిగింది. విద్యుత్ కట్టర్లు, వెల్డింగ్ సామగ్రితో పాటు వేలాది ఇనుప గొట్టాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఛత్తీస్గఢ్ ప్రభుత్వ నక్సల్ నిర్మూలన విధానం కింద నారాయణ పూర్ జిల్లాలోని అబుజ్మార్ ప్రాంతాల్లో జరుగుతున్న నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో

మిగతా 2 లో...

## గిరిజన యువత మార్కెటింగ్ లో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో గిరిజనులకు అందిస్తున్న సేవల గురించి అవగాహన కార్యక్రమంలో పీవో రాల్ యువతీ యువకులకు పలు సూచనలు ఇస్తూ, డ్రోన్ ఆపరేటర్, కంప్యూటర్ హార్డ్వేర్ ఎలక్ట్రానిక్, రిసెప్షన్ నిస్ట్ అసోసియేషన్ శిక్షణ తీసుకుంటున్న యువతి,యువకులు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్నప్పుడు ఎక్కువ శాతం ఇంగ్లీషులోనే మాట్లాడాలని అన్నారు. విద్యా, వైద్యం, గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, గిరిజన రైతులకు వ్యవసాయంలో మెలకువలు మరియు వారికి సబ్సిడీ ద్వారా కరెంటు, బోరు మోటర్లు, నిరుద్యోగ యువతీ యువకులకు పలు శిక్షణలు అందించి ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. గిరిజన విద్యార్థుల పై చదువులకు ఆర్థిక సహాయం, మారుమూల ప్రాంతం గిరిజనులకు వైద్యం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 60 రోజులపాటు శిక్షణ తీసుకున్న యువతీ యువకులు తప్పనిసరిగా ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసి అనుకున్న ఉద్యోగం వచ్చేవరకు కుటుంబాలను పోషించుకోవాలని, అలాగే మీరు నేర్చుకున్నది పదిమంది గిరిజన యువతి యువకులకు తెలిసే విధంగా చేసి వారు కూడా ఇటువంటి శిక్షణలు తీసుకొని ఉద్యోగ అవకాశాలు పొందేలా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కోర్సుల శిక్షకులు శ్రీనివాస్, అరుణ, సులోచన, అబ్దుల్, భవాని, అనూహ్య, వినీత, సమ్మయ్య యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల భారీ ఆయుధ డంప్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)

భద్రతా దళాలు మరోసారి పెద్ద విజయాన్ని సాధించాయి. ఈ నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కింద, నక్సల్ ఆయుధాల కర్మాగారాన్ని నిర్మూలించడంలో నారాయణపూర్ పోలీసులు గణనీయమైన విజయాన్ని సాధించారు. విశ్వసనీయమైన నిఘా సమాచారం ఆధారంగా, సోనేపూర్ పోలీస్ స్టేషన్ నుండి నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్ సమయంలో, కోర్సకోడాన్–పాంగుడ్–కందుల్పార్ ప్రాంతంలో గతంలో నక్సల్స్ దాచిపెట్టిన పెద్ద డంప్ ను విజయవంతంగా కనుగొన్నారు. ఈ సమాచారం ఆధారంగా వేగంగా స్పందించిన డిఆర్జి బృందం, ఈ ప్రాంతంలో ముందస్తు ప్రణాళికాబద్ధమైన ఏరియా డామినేషన్ పెట్రోల్లో అవసరమైన మార్పులు చేయడం ద్వారా ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్లను నిర్వహించింది. ఇటీవల, బిఎస్ఎఫ్తో కలిసి జిల్లా పోలీసులు ఈ ప్రాంతంలో కోర్స్కోడో అనే కొత్త భద్రతా శిబిరాన్ని ప్రారంభించారు. సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో, నక్సల్ రహిత బలమైన బస్తర్ కలను సాకారం చేయడానికి నారాయణపూర్ పోలీసులు ఈ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక "మరాద్ బచావో" ప్రచారాన్ని నిరంతరం నిర్వహిస్తున్నారు. అదే సమయంలో, అబుజ్మాడ్ లో కొత్త శిబిరాలు ఏర్పాటు చేయబడుతున్నాయి అంతర్గత గ్రామాలకు చేరుకోవడానికి రహదారి వంతెనలు కల్వర్టుల నిర్మాణంతో సహా ఇతర ప్రజా సంక్షేమ పథకాలకు మద్దతు ఇస్తున్నారు. దీని ఫలితంగా నక్సల్స్ డంపుల సమాచారాన్ని సాధారణ పౌరులు పోలీసులకు, కేంద్ర బలగాలకు పంచుకుంటున్నారు. స్వాధీనం చేసుకున్న నక్సల్ డంప్ : ఇనుప పైపు అర అంగుళం – 584 ముక్కలు ,ఇనుప పైపు 1 అంగుళం – 588 ముక్కలు, ఇనుప పైపు డెడ్ అంగుళం – 70 ముక్కలు ,ఇనుప పైపు 2 అంగుళం – 30 ముక్కలు , ఇనుప పైపు (చిన్న) డెడ్ అంగుళం – 11 ముక్కలు, ఇనుప పైపు 2.5 అంగుళం – 03 ముక్కలు, అల్యూమినియం అర అంగుళం – 140 ముక్కలు, అల్యూమినియం 2 అంగుళం – ఒక్కొక్కటి 32 ముక్కలు 8 కిలోల బరువు, అల్యూమినియం 3 అంగుళం – ఒక్కొక్కటి 30 ముక్కలు 22.5 కిలోల బరువు, బి జి ఎల్ సెల్ – 61 ముక్కలు, బి జి ఎల్ సెల్ (చిన్న) 21 ముక్కలు, విల్లు బాణం బి జి ఎల్ – 46 ముక్కలు, ఎస్ ఎల్ ఆర్ ఖాళీ మ్యాగజైన్ – 14 , పిస్టల్ ఖాళీ మ్యాగజైన్ – ఒకటి , తుళు మోటార్ – ఒకటి . కిరోసిన్ బ్రష్ బ్లో పంప్ – ఐదు ., కట్టర్ వీల్ – 310 , స్క్రూ(చిన్న) – 04 ప్యాకెట్లు , స్క్రూ(పెద్దది) – ఒకటి , లైట్ త్రీ పిన్ – 6 , లైట్ సింగిల్ బటన్ – 10 . , వెల్డింగ్ ఎలక్ట్రోడ్ హోల్డర్ – ఒకటి . వర్గో ఎలక్ట్రానిక్ కాంపాక్ట్ స్కేల్ – ఒకటి ,.మోటార్ సైకిల్ స్పోక్ – 44 , ఇసుక మిల్ – ఐదు , గ్రైండర్ మెషిన్ – రెండు . , గ్రైండర్ టూల్ బాక్స్ – ఒకటి ,స్టోక్ పిన్ – 40 , స్టోక్ వైజర్ – 11 ప్యాకెట్లు ,గ్రేడింగ్ వీల్ – 05 , మోటార్ బెల్ట్ (రబ్బరు) – 05 , ఇతర యంత్ర ఉపకరణాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను సురక్షితంగా సోన్పూర్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు . నారాయణపూర్ పోలీసులు, కేంద్ర బలగాలు ఈ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి అని అధికారులు అన్నారు.మావోయిస్టులకు వ్యతిరేకంగా మన పోరాటం కొనసాగుతుంది అని భద్రతా దళాల ఈ ప్రాంతంలో శాంతి అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది అని గడువు ముగిసే వరకు మేము నక్సల్ రహిత బస్తర్ కలను సాకారం చేస్తాము అని నారాయణపూర్ పోలీసు సూపరింటెండెంట్ రాబిన్సన్ గురియా అన్నారు .

# ఈ ప్రాంతంపై మక్కువ ఎక్కువ ...

- కష్టకాలంలో ఈ నియోజకవర్గ ప్రజలు నాకు అండగా నిలబడ్డారు
- కమీషన్ ల కోసమే కాళేశ్వరం కట్టారు.
- ఈ పేదోడి ప్రభుత్వంలో కూడు, గూడు కల్పించడమే మా లక్ష్యం
- వరి వేసిన ప్రతి రైతన్నకు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- మున్సిపాలిటీ ఎన్నికల్లో అండగా నిలవండి... అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం.... రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి





**అశ్వారావుపేట, ఫిబ్రవరి 05 ప్రజాజ్యోతి :** నేను కష్ట కాలంలో ఉన్నప్పుడు ఈ నియోజకవర్గ ప్రజలు అండగా నిలబడ్డారని అందుకే ఈ ప్రాంతంపై నాకు అభిమానం ఎక్కువని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయాన్నికాంక్షిస్తూ గురువారం పట్టణంలోని ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించి అనంతరం పోలీస్ స్టేషన్ సెంటర్లో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం కడితే కోట్ల రూపాయల కమిషన్ వస్తుందని, నిబంధనలకు విరుద్ధంగా కట్టారన్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి కూడు గూడు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు సన్న రకం వరి సాగు చేస్తున్న రైతన్నకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా గృహజ్యోతి పథకాన్ని, రేషన్ కార్డులను, పేద్దోవాడు తినే బువ్వకు సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణసౌకర్యం అందించటంతో వారికి ఎంతో ఆర్థిక భారం తగ్గిందన్నారు. 9 నెలల కాలంలో 26 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రూపాయలను రుణ మాఫీని చేశామని, రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.12వేలు ఇస్తున్నమన్నారు .రూ 200 కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూలును ఇచ్చామని అశ్వారావుపేట కూడా కేటాయించామన్నారు. నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడిందని ఇక్కడ విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించడం ఖాయమన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ మున్సిపాలిటీలో రూ.7 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ నూతన భవనాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, రూ.5 కోట్ల రూపాయలతో దొంతుకుంట చెరువును ఆధునీకరణ చేయబోతున్నామని, రూ.1 కోటి రూపాయలతో మార్కెట్ కాంప్లెక్స్ ను నిర్మిస్తామన్నారు. 50 లక్షల రూపాయలతో టాయిలెట్స్ ను, రూ.4 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తి కావస్తున్నాయని, రూ.5.70 కోట్ల రూపాయలతో మినీ స్టేడియాన్ని నిర్మించబోతున్నామన్నారు. డయాలసిస్ సెంటర్ తో పాటు, రక్త నిధి కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జూపల్లి రమేష్, శశికళ, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, తుమ్మ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో లక్ష్యాల సాధనకే ‘సంపూర్ణత అభియాన్’

(మొదటి పేజీ తరువాయి...)

మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లల పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారి బరువు, ఎత్తును క్రమం తప్పకుండా పరిశీలిస్తూ అవసరమైన పోషకాహారం అందించాలని తెలిపారు. యువత ఉపాధి అవకాశాల్లో రాణించాలంటే తగిన శిక్షణ పొందాలని, పరిశ్రమలు, సంస్థల్లో పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మహిళలు, యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలంటే అవసరమైన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కోళ్ల పెంపకం, చేపల సాగు, ఇటుకల తయారీ వంటి రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకుంటే ఇంటి వద్దే స్వయం ఉపాధితో కుటుంబాన్ని పోషించవచ్చని చెప్పారు. రైతులు భూమిలో సగభాగాన్ని మునగ వంటి మొక్కలు నాటడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, మునగ ఆకుల ద్వారా కూడా మంచి దిగుబడి సాధ్యమని వివరించారు. పశువులకు అవసరమైన మేతను స్వయంగా పెంచుకోవడం ద్వారా పాల ఉత్పత్తులు పెంచుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దవాఖాన ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఆవు – దూడను పట్టుకొని మురిసిపోయారు. స్టాళ్లను మరోసారి విద్యార్థులచే ఏర్పాటు చేయించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక గ్రామస్తులు, మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, సీఈవో నాగలక్ష్మి , డీఎంహెచ్ వో తుకారాం, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణకుమారి, జిల్లా పశు వైద్య అధికారి వెంకటేశ్వరరావు, సీడీపీఓ మంగతార, తహసిల్దార్ కాసిం, మండల అభివృద్ధి అధికారి బాలరాజు, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**పాల్వంచ : ఫిబ్రవరి 5: ప్రజా జ్యోతి** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో 49 రోడ్డు ప్రమాదాలు జరగగా 17 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో మరొక్క ప్రాణం పోకుండా తక్షణమే అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ప్రమాదాల వివరాలను సమీక్షిస్తూ, ప్రమాదాలకు దారి తీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.రహదారుల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా రోడ్డు రిపేర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేయాలని, రహదారుల మరమ్మతులకు అవసరమైన సామాగ్రి, పనిముట్లు, వనరులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే గుంతలు, దెబ్బతిన్న రహదారులు, సూచికల లేమి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పాఠశాలల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి భద్రత అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు, చిత్రాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్సీసీ విద్యార్థుల ద్వారా హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ప్రతి బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలపై క్రమం తప్పకుండా నివేదికలు అందించాలని, ఎక్కడైనా రక్త కొరత ఉన్నట్లయితే వెంటనే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా వైద్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని, ఎక్కడ సిగ్నల్ లైట్లు అవసరమో, డైవర్షన్లు, డివైడర్లు, ప్రమాద సూచికలు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు వివరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపడుతున్న మరమ్మతులు, కనెక్టివిటీ రహదారుల పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో నిర్ణీత కాలపరిమితిలో తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్, అనుమతులు, ఇతర సాంకేతిక చర్యలు వేగంగా చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు





**పినపాక,ఫిబ్రవరి 05(ప్రజాజ్యోతి):** పినపాక మండలానికి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన కంటిపూడి వెంకటేశ్వరరావును గురువారం సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీతంపేట గ్రామ సర్పంచ్ శివశంకర్, ఉపసర్పంచ్ ఆరె శ్రవంతి, దుగ్నేపల్లి గ్రామ సర్పంచ్ గుండాపు కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ సందీప్ రాజ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పోకల కృష్ణార్జున్, కొండేరు కృష్ణమూర్తి, నవీన్ తదితరులు పాల్గొని నూతన ఎంపీడీవోకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటిపూడి వెంకటేశ్వరరావు గతంలో నిబద్ధతతో, బాధ్యతాయుతంగా సేవలు అందించారని పేర్కొన్నారు. అలాంటి అనుభవం కలిగిన అధికారి పినపాక మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం మండల ప్రజలకు గర్వకారణమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో మండల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన ఎంపీడీవో కంటిపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## కెఓసి లో పర్యటించిన సింగరేణి డైరెక్టర్

- బొగ్గు ఉత్పత్తిలో ఆటకం కలిగించదు





**టేకులపల్లి,ఫిబ్రవరి05,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసిలో సింగరేణి డైరెక్టర్ ఎం.తిరుమలరావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కేఓసి వ్యూ పాయింట్ నుంచి పని జరిగే స్థలాలను పరిశీలించారు. ఇల్లందు జిఎం కృష్ణయ్యను బొగ్గు రోజువారి ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్,లోడింగ్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలని వారికి సూచించారు.బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.సింగరేణి సిబ్బందికి రక్షణతో కూడిన ఉత్పత్తిని తీసి సమస్త నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని ఆయన తెలిపారు.సింగరేణి డైరెక్టర్ ఎం.తిరుమలరావును కేఓసి పిఓ గోవిందరావు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేఓసి పిఓ గోవిందరావు, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహారాజు, కెఓసి మేనేజర్ శ్రీనివాస్ రావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సింగరేణి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు జేఏసీ సదస్సును జయప్రదం చేయండి : ఐఎఫ్ టి యు పిలుపు




**టేకులపల్లి,ఫిబ్రవరి05,ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని నూతన వ్యవసాయ చట్టాలను నూతన విద్యుత్ బిల్లును ఉప సంహరించుకోవాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 12న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ గురువారం పిలుపునిచ్చారు.అలాగే టేకులపల్లి జేఏసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి.6 న జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరారు. టేకులపల్లిలో జరిగిన ఐఎఫ్టియు ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు బడా పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి దేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కోడులను ఉపసంహరించుకొనే వరకు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ పిలుపులో భాగంగా ఈ 6న జరుగు సదస్సుకు సింగరేణి గ్రామపంచాయతీ హమాలీ మిషన్ భగీరథ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు ఇంకా తదితర సంఘటిత,అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.బిచ్చు.బి. మంచ, కానుగుల వెంకన్న,జి. రామారావు, ఎం. వినోద్, కె.ఎర్రయ్య,రత్నాచారి,బి. బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ



**దమ్మపేట, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** మందలపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు గురువారం పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, సెక్రటరీతో పాటు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సమక్షంలో కూలీలకు పని చేయుటకు అవసరమైన పలుగులు, పారలు, తట్టలు అందజేశారు. ఉపాధి పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## విలువిద్య కోచ్ నియామకాల ఇంటర్వ్యూలు పూర్తి





**పాల్వంచ , ఫిబ్రవరి 5,ప్రజా జ్యోతి:** భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఏఎస్ ఆదేశాల మేరకుపాల్వంచ మండల పరిధిలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో గురువారం విలువిద్య (ఆర్చరీ) కోచ్ (1పోస్ట్ ) నియామకాల కోసం ఇంటర్వ్యూ నిర్వహించారు.ఈ నియామకాల కోసం జాతీయ స్థాయిలో విలువిద్యలో ప్రావీణ్యం కలిగి ఆటలాడిన నలుగురు అభ్యర్థులు హాజరయ్యారు. వీరి ఎంపిక ప్రక్రియలో భాగంగా మౌఖిక ఇంటర్వ్యూ, విలువిద్య వివిధ ప్రత్యక్ష పరీక్ష నిర్వహించారు. వివిధ అంశాల నుండి విలువిద్యకు సంబంధించిన ప్రశ్నలను సంధించారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ అశోక్ నియామకాలకు వచ్చిన అభ్యర్థులను మౌఖికంగా పరీక్షించారు. అదేవిధంగా స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, కమిటీ ఆధ్వర్యంలో పరీక్షించారు. నియమకాల ఫలితాలు ప్రాజెక్టు అధికారి వెల్లడిస్తారని తెలిపారు. ఈ నియామకాల ప్రక్రియలో గిరిజన సంక్షేమ శాఖ స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, భద్రాది జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాలరావు, ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ మెంబర్ పి.శంకరయ్య, హెచ్ ఎం యన్ .చంద్, పి డి బాల సుబ్రహ్మణ్యం, పద్దం రాంబాబు,పిఈటి అంజయ్య, మారప్ప, క్రీడా పాఠశాల కోచ్ లు ప్రసాద్, సంజిత్ మండల్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీరా సత్యవతి గెలుపుకై ఇంటింటి ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డు ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిని అజ్మీరా సత్యవతి గెలుపు కోసం గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిని అజ్మీరా సత్యవతి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అధికార పార్టీ అభ్యర్థికి కాకుండా మున్సిపాలిటీని గత హయంలో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రజలు ఆలోచించి అజ్మీర సత్యవతిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ జెకె శ్రీను, టీచర్ శ్రీనివాసులు, నాయకులు శ్రీను నాగేశ్వరరావు, ఆర్మీ రవి, సిపిఐ, ఐక్య కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 12 మంది మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిలో 8 మంది మహిళలు ,నలుగురు పురుషులు
- లొంగిపోయిన మావోయిస్టులపై 54 లక్షల రివార్డు
- ఆయుధాలు స్వాధీనం




**చర్ల, ఫిబ్రవరి 05:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్. జిల్లాలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో పోలీసులు పెద్ద విజయం సాధించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "నియాద్ నెలనార్" కార్యక్రమం పునరావాస విధానం ద్వారా ప్రభావితమై, డి వి సి ఏం తో సహా మొత్తం 12 మంది సాయుధ మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయారు.లొంగిపోయిన వారిలో ఎనిమిది మంది మహిళా మావోయిస్టులు, నలుగురు పురుష మావోయిస్టులు ఉన్నారు. ఈ మావోయిస్టులందరిపై మొత్తం 54లక్షల రివార్డ్ ప్రకటించారు. లొంగిపోయిన సమయంలో,మావోయిస్టులు ఒక ఏకె -47 , రెండు ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్‌ను పోలీసులకు అందజేశారు. పోలీసు అధికారుల ప్రకారం, లొంగిపోయిన 12 మంది మావోయిస్టులు కాల్పులు, ఐ ఈ డి పేలుళ్లు దహనం వంటి అనేక తీవ్రమైన నక్సలైట్ సంఘటనలలో పాల్గొన్నారని తెలిపారు.బస్తర్ ఐజీ పి. సుందర్‌రాజ్, సిఆర్‌పిఎఫ్ డిఐజి దేవేంద్ర సింగ్ నేగి, పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర యాదవ్, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఉలాండన్ యార్క్, డిఎస్పీ శరద్ జైస్వాల్, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ వినీత్ సాహు ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో ఈ లొంగుబాటు జరిగింది. ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం, లొంగిపోయిన మావోయిస్టులకు అధికారులు ఒక్కొక్కరికి 50,000 రూపాయల నగదు సహాయం అందించారు.ఈ ఏడాది ఇప్పటివరకు 888 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 2026లో ఇప్పటివరకు మొత్తం 888 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,163 మందిని అరెస్టు చేశారని పోలీసులు నివేదించారు. అదనంగా, వివిధ ఎన్‌కౌంటర్లలో 231 మంది మావోయిస్టులు మరణించారు అని అధికారులు అన్నారు .బస్తర్‌లోని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి. సుందర్‌రాజ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు పునరావాస విధానం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సానుకూల మార్పులను తీసుకువస్తున్నాయి అని మావోయిస్టులు క్రమంగా జనజీవన స్రవంతి లోకి తిరిగి వస్తున్నారు" అని అన్నారు.మిగిలిన నక్సలైట్ కార్యకర్తలను లొంగిపోవాలని విజ్ఞప్తి చేస్తూ, హింస మార్గం విధ్వంసం, బాధ , చీకటికి దారితీస్తుందని, ఆయుధాలను వదులుకుని జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని గౌరవప్రదమైన జీవనం కొనసాగించాలని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



**బూర్గంపహాడ్,ఫిబ్రవరి5 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని బూర్గంపాడు ఎంపీడీవో జమలారెడ్డి లబ్ధిదారులకు సూచించారు.గురువారం ఆయన మండలంలోని ఉప్పుసాక గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను స్థానిక సర్పంచ్ వర్సా మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్‌తో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఆయన స్టెప్ బై స్టెప్ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు డబ్బులు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు.వివిధ స్థాయిలో ఉన్న నిర్మాణాలను త్వరతిగతిన పూర్తి చేసి సహకరించాలని సూచించారు.అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన నర్సరీని ఆయన పరిశీలించారు. వర్షాకాలం సీజన్ కు సరిపడా మొక్కలను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కొర్సా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఏరియా జీఎం



**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 5 – ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయ భవనంలో పర్సనల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, పర్చేస్ విభాగాల కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన భవనాన్ని ఏరియా జీఎం షాలేం రాజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... ముందుగా వివిధ విభాగాల ఉద్యోగులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం అన్ని జీఎం కార్యాలయ విభాగాలు ఒకే చోట అందుబాటులో వుండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని మరియు అన్ని రకాల సేవలు ఈ నూతన భవన సముదాయం నుండి జరుగుతాయని తెలిపారు అలాగే నూతన జిఎం కార్యాలయ భవనంలో ఇంకా ఏమైనా కావలసిన ఆధునికరణ పనులు ఉన్నట్లయితే వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సివిల్ సిబ్బందిని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస్ ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏజిఎం బీబస్స్న , ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు ఏజిఎం(పర్సనల్) జీవీ మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర అధికారులు, విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## టేకులపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన ఇల్లందు డీఎస్పి

- సైబర్ నేరాలు బారిన పడకుండా ప్రజలను అప్రమత్తంగా ఉండాలి
- డీఎస్పీ వెంకన్న బాబు




**టేకులపల్లి,ఫిబ్రవరి05,ప్రజాజ్యోతి:** టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను ఇల్లందు డి ఎస్పి వెంకన్న బాబు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీ స్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అం దుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ,టేకులపల్లి ఎస్సై రాజేందర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**పాల్వంచ : ఫిబ్రవరి 5: ప్రజా జ్యోతి:** స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలు

- వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ ప్రదర్శన ,భారీగా పాల్గొన్న క్రీడాకారులు

**దమ్మపేట, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్–2025–26 క్రీడా పోటీల్లో భాగంగా అశ్వరావుపేట నియోజకవర్గ స్థాయి పోటీలు మండలంలోని టి.జి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్ దమ్మపేట క్రీడా ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, పుట్ బాల్, చెస్, క్యారమ్స్, అథ్లెటిక్స్ వంటి విభిన్న క్రీడాంశాలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దమ్మపేట మండల తహశీల్దారు శ్రీ రామ్ నరేష్, ఎంపీడీవో శ్రీ బి. రవీందర్ రెడ్డి, ఎంఈఓ శ్రీమతి కె. లక్ష్మీతో పాటు దమ్మపేట గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి, పార్కలగండి గ్రామ సర్పంచ్ కొమరం సుశీల, మార్కెట్ యార్డ్ చైర్మన్ వాసం రాణి, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వర్లు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. పోటీల్లో కబడ్డీ బాలుర విభాగంలో దమ్మపేట, బాలికల విభాగంలో అశ్వరావుపేట విజేతలుగా నిలవగా, ఖో–ఖో బాలుర, బాలికల విభాగాల్లో దమ్మపేట జట్లు విజయం సాధించాయి. వాలీబాల్ బాలుర విభాగంలో దమ్మపేట, బాలికల విభాగంలో అశ్వరావుపేట, పు ట్ బాల్ బాలుర విభాగంలో అన్నపురెడ్డిపల్లి జట్లు విజేతలుగా నిలిచాయి. చెస్, క్యారమ్స్, అథ్లెటిక్స్ విభాగాల్లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందజేశా రు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.





# బీజాపూర్ లో ఎన్ కౌంటర్

- ఒక మావోయిస్టు మృతి
- దక్షిణ బస్తర్ డివిజన్‌కు చెందిన డీవీసీఎం ఉధమ్ సింగ్‌గా గుర్తింపు
- మృతి చెందిన మావోయిస్టుపై ఎనిమిది లక్షల రివార్డ్
- ఘటనా స్థలం నుండి ఏకే-47,ఆయుధాలు స్వాధీనం






**చర్ల, ఫిబ్రవరి 05:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం నైరుతి ప్రాంతంలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ కొండ ప్రాంతంలో భద్రతా దళాలకు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు లో ఒక సాయుధ మావోయిస్టు మృతి చెందాడు.మృతి చెందిన మావోయిస్టును దక్షిణ బస్తర్ డివిజన్‌కు చెందిన డీవీసీఎం ఉధమ్ సింగ్‌గా గుర్తించారు, అతని పై రూ. 8 లక్షల రివార్డు ప్రకటించారు. ఎన్‌కౌంటర్ స్థలం నుండి ఒక ఏకే-47 రైఫిల్, పేలుడు పదార్థాలు ఇతర మావోయిస్టు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సౌత్ బస్తర్ డివిజన్‌కు చెందిన డి వి సి ఏం ఉధమ్ సింగ్ ఇతర సాయుధ మావోయిస్టులు ఉన్నారనే సమాచారం మేరకు డి ఆర్ జి బీజాపూర్ , కోబ్రా సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్ సమయంలో గురువారం ఉదయం 7 గంటల ప్రాంతంలో భద్రతా దళాలు మావోయిస్టుల మధ్య అడపా దడపా కాల్పులు ప్రారంభమయ్యాయి అని సెర్చ్ ఆపరేషన్ సమయంలో ఉధమ్ సింగ్ మృతదేహాన్ని సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు.ఎన్‌కౌంటర్ తర్వాత ఆ ప్రాంతంలో క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఒక ఏ కె -47 రైఫిల్, రెండు మ్యాగజైన్‌లు, 28 రౌండ్లు, కార్డెక్స్ వైర్, వైర్‌లెస్ సెట్, ఒక మొబైల్ ఫోన్, ఒక బ్యాక్‌ప్యాక్, ఒక టిఫిన్ బ్యాగ్ ఇతర మావోయిస్టు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మృతిచెందిన మావోయిస్టు 2002-03లో సంస్థలో చేరాడు అని ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో చాలా కాలంగా చురుగ్గా ఉన్నాడు అని బీజాపూర్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో అతనిపై మొత్తం తొమ్మిది క్రిమినల్ కేసులు నమోదయ్యాయి అని అధికారులు అన్నారు .బీజాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ, 2025లో జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్లలో 163 మంది మావోయిస్టులు మరణించగా, 2026 లో ఇప్పటివరకు 11 మంది మావోయిస్టులు మరణించారని తెలిపారు. జనవరి 2024 నుండి జిల్లాలో నిర్వహించిన మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలలో 232 మంది మావోయిస్టులు మరణించారని, 1,163 మంది అరెస్టు అయ్యారని, 888 మంది మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారని ఆయన తెలిపారు.గురువారం బీజాపూర్ జిల్లా ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పి., సిఆర్‌పిఎఫ్ ఆపరేషన్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ బి.ఎస్. నేగి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఇతర సీనియర్ అధికారులు ఎన్‌కౌంటర్ ఆపరేషన్ గురించి వివరణాత్మక సమాచారాన్ని అందించారు. ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడానికి మావోయిజాన్ని నిర్మూలించడానికి కార్యకలాపాలు నిరంతరాయంగా కొనసాగుతాయని అన్నారు .

# 218 బెటాలియన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**చర్ల, ఫిబ్రవరి 05:(ప్రజా జ్యోతి ):** చత్తీస్గడ్ రాష్ట్రంలోని టేకులూర్ లో ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సిజి) సెక్టార్ శ్రీ షాలిన్, డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ప్రొవిజన్) కొంటా శ్రీ రాజేష్ పాండే, 218 బెటాలియన్ కమాండెంట్ శ్రీ మొహమ్మద్ ఖలీద్ ఖాన్ సమర్థ మార్గదర్శకత్వంలో, సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ లో భాగంగా ఒక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సెకండ్ ఆఫీసర్ ఇన్ కమాండ్ (ప్రొవిజన్) శ్రీ విశ్వాస్ కుమార్ సింగ్ మరియు 218 బెటాలియన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఘుల్ పి. నాయకత్వం వహించారు. ఈ వైద్య శిబిరం బిజాపూర్ (సిజి) జిల్లాలోని పామెడ్ పోలీస్ స్టేషన్ లోని టెక్లార్ గ్రామంలో జరిగింది. దాదాపు 70 మంది గ్రామస్తులు ఈ శిబిరం నుండి ప్రయోజనం పొందారు. వైద్య సౌకర్యాలు పరిమితంగా ఉన్న స్థానిక జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడం ఈ వైద్య శిబిరం లక్ష్యం. వైద్య బృందం సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది, సాధారణ వ్యాధుల కోసం రోగులను పరీక్షించింది వైద్య సలహాలను అందించింది ఉచిత మందులను పంపిణీ చేసింది. మహిళలు, పిల్లలు వృద్ధులకు చికిత్స చేయడంతో పాటు పరిశుభ్రత, పోషకాహారం నివారణ ఆరోగ్య సంరక్షణ చర్యల గురించి అవగాహన పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రామీణ ప్రాంతం వారు ఎదుర్కొంటున్న చర్మ వ్యాధులు, పిల్లల వైద్యం ఆర్థోపెడిక్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ సునీల్ కుమార్ నేతృత్వంలోని ఎఫ్ /218 బెటాలియన్ ఇన్స్పెక్టర్ నితీష్ కుమార్ నేతృత్వంలోని సి /218 బెటాలియన్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించాయి.

# పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన టిజిబిఐఈ డిప్యూటీ సెక్రటరీ



**పాల్వంచ, ఫిబ్రవరి 5,ప్రజా జ్యోతి:** జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ సిహెచ్. హేమచందర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావుతో కలిసి కొత్తగూడెం, పాల్వంచ, అశ్వరావుపేట, ములకలపల్లి, భద్రాచలం ప్రాంతాల్లోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులు, ల్యాబ్ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, ప్రశ్నపత్రాల గోప్యత, పరీక్షల నిర్వహణ విధానాలు, పారదర్శకత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. నిబంధనల ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాల నిర్వాహకులకు, పరీక్షా సిబ్బందికి సూచనలు చేశారు.గురువారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షల హాజరు వివరాలను వెల్లడించారు ,ఉదయం నిర్వహించిన పరీక్షలలో జనరల్ విభాగంలో 923 మందికి గాను 898 మంది హాజరుకాగా 25 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్య విభాగంలో 407 మందికి గాను 383 మంది హాజరై 24 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 1330 మందికి గాను 1281 మంది హాజరు కాగా 49 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలలో జనరల్ విభాగంలో 782 మందికి గాను 761 మంది హాజరై 21 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్య విభాగంలో 300 మందికి గాను 278 మంది హాజరై 22 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా మధ్యాహ్నం 1082 మందికి గాను 1039 మంది హాజరు కాగా 43 మంది గైర్హాజరయ్యారు.మొత్తం రోజువారీగా రెండు సెషన్లలో కలిపి 2412 మందికి గాను 2320 మంది హాజరై 92 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అన్ని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు.

# రూ10.73 లక్షల విలువైన గంజాయి పట్టివేత



**భద్రాచలం, ఫిబ్రవరి 5,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో గురువారం ఆర్టీ ఏ కార్యాలయం వద్ద ఖమ్మం ఎక్సైజు ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు కారులో తరలిస్తున్న రూ.10.73 లక్షల విలువైన 15.70 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఎన్‌ఫోర్సమెంటు సీఐ సీహెచ్ శ్రీనివాసు, సిబ్బంది ఆర్టీఏ కార్యాలయం సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న కారును ఆపి తనిఖీలు చేయగా దాంట్లో గంజాయి లభ్యమైంగి. ఈ గంజాయిని ఒడిశా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు నిందితులు తెలిపారు. గంజాయిని తరలిస్తున్న రాజస్థాన్ రాష్ట్రంకు చెందిన శేఖర్ రామ్, హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన రఘు విష్ణోయిలను అరెస్టు చేసి భద్రాచలం ఎక్సైజు పోలీసు స్టేషన్‌కు తరలించారు. అలాగే ఒక కారు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్ ,హరీశ్ ,విజయ్ వీరబాబు,ఉపేందర్ లు పాల్గొన్నారు.

# నేటి నుండి డివిజన్ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు

- నూతనంగా నిర్మించిన పోలీస్ శాఖ గ్రౌండ్ లో ప్రారంభం






**చర్ల , ఫిబ్రవరి 05:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో పోలీస్ శాఖ ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో నేటి నుండి సిఎం కప్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు సిఎం కప్ క్రీడల కన్వీనర్ ఎంపిడివో ఈదయ్య సిఐ రాజువర్మలు తెలిపారు.రెండురోజుల పాటు జరగనున్న క్రీడాపోటీల్లో కబడ్డీ ఖఖో వాలీబాల్ ఫుట్ బాల్ క్యారమ్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు.కావున చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాలకు చెందిన క్రీడాకారులు,యువతి,యువకులు పాల్గొని పోటీలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి కలదు అని ఎంపిడివో సిఐ రాజువర్మలు తెలిపారు.రెండురోజుల పాటు జరగనున్న క్రీడలను తిలకించి విజయవంతం చెయ్యాలని అన్నారు.

# ఏకలవ్య పాఠశాలల్లో చేరికలకు ఐటీడీఏలో ప్రత్యేక సెల్ ఏర్పాటు

- గురుకులాల ప్రవేశ పరీక్ష కరపత్రాలను ఆవిష్కరించిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం, ఫిబ్రవరి 5,ప్రజాజ్యోతి :** తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో గిరిజన బాలబాలికలకు అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తున్నందున, ఈ పాఠశాలల్లో ఆరవ తరగతిలో ప్రవేశంనకు గిరిజన బాల బాలికలు సులభంగా దరఖాస్తు చేసుకోవడానికి భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు తన చాంబర్లో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షకు సంబంధించిన కరపత్రాలను పీవో రాహుల్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గండుగులపల్లి, పాల్వంచ, గుండాల, టేకులపల్లి, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, ఖమ్మం జిల్లాలోని సింగరేణి మండలలో ఈ పాఠశాలలు నడపబడుతున్నాయని, ఈ పాఠశాలల్లో ఆరో తరగతిలో బాలికలకు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు కలవని, ఆరవ తరగతిలో దరఖాస్తులు చేసుకోవడానికి ఐదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల వివరాలతో భద్రాచలం ఐ టి డి ఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సెల్ ను సంప్రదించి వంద రూపాయలు చెల్లించి ఆన్లైన్ ద్వారా ఎంట్రన్స్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఎం ఆర్ ఎస్ సిబ్బంది వినేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



# వడ్డీ వ్యాపారస్తులు.. రౌడీషీటర్లే...!

- ఓటర్లను వెంటాడుతున్న 'నేరస్తుల పరేడ్'
- భయ రాజకీయాలకు వేదికైన పట్టణ ఎన్నికలు
- క్లీన్ ఇమేజ్ అభ్యర్థుల కన్నా.. వివాదాస్పదులకే సీట్లు
- కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ పార్టీలు ఇదే తీరుతో ముందుకు..

**ప్రజాస్వామ్యం పేరుతో జరుగుతున్న ఈ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు ఈసారి ప్రజలకు పండుగలా కాకుండా భయాన్ని కలిగించే పోరుగా మారుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈసారి బరిలో నిలిచిన కొందరు అభ్యర్థుల నేపథ్యాలు చూస్తే, ఇది ఎన్నికల పోరా? లేక నేరస్తుల పరేడ్ నా? అన్న ప్రశ్న ఓటర్లను వెంటాడుతోంది.**

**కార్పొరేషన్, మున్సిపల్ బరిలో వివాదాస్పద అభ్యర్థులే ఎక్కువ?**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

వడ్డీ వ్యాపారాలతో ప్రజల రక్తాన్ని పీల్చిన వారు, భూకబ్జాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు, రౌడీషీటర్లు, హత్య కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు సైతం ఈ ఎన్నికల రణరంగంలోకి దిగడం జిల్లా రాజకీయాలను కలుషితం చేస్తున్నదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజల భద్రత, పాలన కోసం ఎన్నికయ్యే పదవులకు ప్రజలనే భయపెట్టిన ముఖాలు పోటీ పడటం పట్ల ఓటర్లలో తీవ్ర ఆగ్రహం, ఆందోళన వ్యక్తమవుతోంది.

### ››› వడ్డీ వ్యాపారులు, భూకబ్జాదారులు..

కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల బరిలో నిలిచిన కొందరు అభ్యర్థుల నేపథ్యాలపై జిల్లావ్యాప్తంగా చర్చ సాగుతోంది. ప్రజాసేవ నినాదాలతో ముందుకు వస్తున్న పలువురు అభ్యర్థులపై ఇప్పటికే పలు ఆరోపణలు ఉండటం రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా వడ్డీ వ్యాపారం చేసే వారు, భూకబ్జాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు కూడా ఎన్నికల బరిలో ఉండటం విమర్శలకు దారి తీస్తోంది. ఐదు, పది రూపాయల వడ్డీ పేరుతో పేదలను, కూలీలను, చిన్న వ్యాపారులను పీల్చిపిప్పి చేసిన వడ్డీ వ్యాపారస్తులు ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా మారాలని ప్రయత్నించడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అవసరంలో ఉన్నవారికి డబ్బులు ఇచ్చి, ఆపై వడ్డీ పేరుతో వారి భూములు, ఇళ్లు, ఆస్తులపై కన్నేసిన వ్యక్తులే ఇప్పుడు ఓట్ల కోసం చేతులు జోడించడం ద్వంద్వ వైఖరేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ భుములకు నకిలీ కాగితాలతో భూకబ్జాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు వ్యక్తులు కూడా అభివృద్ధి, సంక్షేమం అంటూ ప్రచారం చేయడం వ్యంగ్యంగా మారిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

### ››› రౌడీషీటర్లు, హత్య కేసుల నిందితులు..

మరోవైపు జిల్లాలోని కొన్ని డివిజన్లు, వార్డుల్లో రౌడీషీటర్లు, హత్య కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు కూడా పోటీలో ఉండటం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. పోలీస్ రికార్డుల్లో పేర్లు ఉన్న వ్యక్తులు ఎన్నికల బరిలోకి రావడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పలువురు అభిప్రాయపడుతున్నారు. గెలుపు లెక్కల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఇలాంటి అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రదానంగా అధికార కాంగ్రెస్ , బిఆర్ఎస్, సిపిఐ నుండి పోటి చేస్తున్న అభ్యర్థులలో



ఇలాంటి నేర చరిత్ర కలిగిన వాళ్ళు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో డబ్బు, బలప్రయోగం, భయభ్రాంతుల రాజకీయాలే ఈసారి ఎన్నికల్లో పైచేయి సాధిస్తున్నాయన్న భావన బలపడుతోంది. ఈ నేఫద్యంలోనే ప్రజల మధ్య పనిచేసిన, మంచి పేరు ఉన్న అభ్యర్థులకంటే వివాదాస్పద నేపథ్యం ఉన్నవారికే ప్రాధాన్యం దక్కుతోందన్న అసంతృప్తి కూడా సామాన్య ఓటర్లలో వ్యక్తమవుతోంది. మొత్తంగా చూస్తే, ఈసారి కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు ప్రజాసేవ కంటే ఆరోపణల రాజకీయాలకే అద్దం పడుతున్నాయన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. వడ్డీ వ్యాపారస్తులు, రౌడీషీటర్లు, వివాదాస్పద వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా మారితే పట్టణ పాలన ఎటు దారి తీస్తుందన్న ప్రశ్న జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చివరకు ఈ నేపథ్యాలన్నింటినీ గమనించిన ఓటర్లు ఏ నిర్ణయం తీసుకుంటారన్నదే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనుంది. ప్రజాజ్యోతి పరిశీలనలో లభించిన వివరాలతో.. అభ్యర్థుల వాస్తవ ముఖాలను ప్రజల ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం కొనసాగనుంది. ఈ నేపథ్యంలో నేరారోపణ అభ్యర్థుల పూర్తి స్థాయి సమాచారంతో తదుపరి కథనం రానుంది.

# సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్యాలను సమష్టిగా సాధిద్దాం

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**పాల్వంచ, ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి:** నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్యాలను జిల్లా స్థాయిలోను, గుండాల మండలంలోను సమన్వయంతో సాధిద్దామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ జిల్లా, ఆస్పిరేషనల్ మండలం (ఆకాంక్షిత మండలం) కార్యక్రమంలో భాగంగా గురువారం గుండాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా గుండాల గ్రామ కూడలి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. సంపూర్ణత అభియాన్ 2.0 క్యాంపెయిన్‌ను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు, ఈ క్యాంపెయిన్ జనవరి 28 నుంచి ఏప్రిల్ 14 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ప్రతి నెలా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు అయిన పిల్లల ఎత్తు, బరువు కచ్చితంగా కొలిచి నమోదు చేయాలని, పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు అయిన 6 నెలల నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ బాలామృతం మరియు ఇతర పోషక ఆహారాన్ని అందించాలని సూచించారు. గుండాల మండలంలోని గ్రామ సర్పంచులు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పిల్లలకు అవసరమైన పోషకాహారం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆశ , ఏఎన్ఎంలు వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా క్షయ (టీబీ) బాధితులను గుర్తించి, వారికి అవసరమైన చికిత్స అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా పశు వైద్య అధికారులు అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని ఆదేశించారు. అదే విధంగా గుండాల మండలంలో ఉన్న పశువుల సంఖ్య ఆధారంగా అవసరమైన పశుగ్రాసాన్ని రైతులు సాగు చేయాలనిసూచించారు. దీనివల్ల పశువులకు సరిపడా మేత లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సంపూర్ణత అభియాన్ 2.0 పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. సంపూర్ణత అభియాన్‌లో జిల్లాను, గుండాల మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్, విద్య, పశు వైద్య శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి, సిపిఓ సంజీవ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి లెనినా స్వర్ణలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి వెంకటేశ్వర్లు, గుండాల మండలం ఎంపీడీవో బాలరాజు, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో నవనీత్, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష

- **టిడిపి, బిఆర్ఎస్ వాటిలో నుండి కాంగ్రెస్ లోకి పలువురి చేరిక**





**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 9వ వార్డుకు చెందిన టిడిపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పదని, ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు గందె సదానందం, ఇమామ్, పార్వతి, మహమూద్, వెంకన్న, కుంట రాజు, నాయకులు పాల్గొన్నారు.

## పరామర్శించేందుకు వెళ్లి.... పరలోకాలకు

- **ములకలపల్లి మండలంలో రోడ్డు ప్రమాదం.. ఆటోని ఢీకొన్న లారీ యువతి మృతి**





**ములకలపల్లి, ఫిబ్రవరి 05, ప్రజాజ్యోతి :** మండలంలోని మాదారం గ్రామపరిధిలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంధువును పరామర్శించేందుకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఆటో ఒక లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు యువతులకు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తగూడెంలోని ఓ ప్రవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కల్లూరి ప్రమీల అన్నయ్య ప్రశాంత్‌ను పరామర్శించేందుకు కుటుంబ సభ్యులు, బంధువులు వెళ్లారు. అక్కడి నుంచి ఆటోలో తిరిగి వస్తుండగా మాదారం గ్రామం సమీపంలో ఎదురుగా వచ్చిన లారీని ఆటో బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తాటి సుబ్బనగూడెం గ్రామానికి చెందిన కారం వెంకటేష్, నాగలక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె కారం నాగేశ్వరి (22) తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. కొత్తగంగారం గ్రామానికి చెందిన కారం సంధ్యకు తలకు తీవ్ర గాయాలవడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉంది. ప్రాథమిక చికిత్స అనంతరం ఆమెను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అలాగే కణితి బూలక్ష్మి కూడా తలకు గాయాలవడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. కల్లూరి ప్రమీల స్వల్ప గాయాలతో మంగపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడం గమనార్హం. లారీ అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గందె పద్మను గెలిపించాలని ప్రచారం





**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గందె పద్మ సదానందం ను గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ వాటిని ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషితో మున్సిపాలిటీలో రూ. కోట్ల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. తొమ్మిదో వార్డు ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గందె పద్మ సదానందం చేతి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గందె సదానందం, గందె సందీప్, ఇమామ్, సైదులు, ఈశ్వర్, రామకృష్ణ, నాగేశ్వరరావు, మహమూద్, రాజు, జుభేదా, పార్వతి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పాబోలు స్వాతి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి





**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 18వ వార్డు ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిని పాబోలు స్వాతి మణికిరణ్ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం బిఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. అదేవిధంగా సిట్టింగ్ కౌన్సిలర్ గా మరో మారు పోటీ చేయుచున్న పాబోలు స్వాతి మణికిరణ్ ను వార్డు ప్రజలు ఆదరించి, 11న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పాబోలు స్వాతి మణికిరణ్ ను మరోసారి గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యలతో పాటు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అండగా గతంలో ఉన్నారని, మరల ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.